**నయా మాల్**

# చేతిలో చిత్రాల పెట్టె!






స్మార్ట్‌ఫోన్ల రాకతో 'ఫొటోగ్రఫీ' రూపమే మారిపోయింది. ఎక్కడికి వెళ్లినా.. జేబులోంచి ఫోన్ తీయడం, 'క్లిక్' అనిపించడం సర్వసాధారణమై పోయింది. అయితే, స్మార్ట్‌ఫోన్ ఫొటోలను ప్రింట్ చేయడానికి ప్రఖ్యాత ఫ్యుజిఫిల్మ్ సంస్థ ఇన్‌స్టాక్స్ స్క్వేర్ లింక్ పేరుతో ఓ ప్రింటర్‌ను తీసుకొచ్చింది. వివిధ రంగుల్లో లభ్యమయ్యే ఈ స్మార్ట్ ప్రింటర్.. తక్కువ బరువుతో, ఎక్కడికైనా వెంట తీసుకు వెళ్లగలిగేలా ఉంటుంది. ముఖ్యంగా ట్రావెలింగ్ చేసేవారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. 'ఇన్‌స్టాక్స్ లింక్' యాప్ ద్వారా ప్రింటర్‌ను స్మార్ట్‌ఫోన్‌కు కనెక్ట్ చేసుకోవచ్చు. ఫోన్‌లోని ఫొటోలను క్రియేటివ్‌గా మార్చుకొని.. నేరుగా ప్రింట్ తీసుకోవచ్చు. కేవలం 90 సెకండ్లలోనే ఫొటోను ప్రింట్ తీసి.. చేతికి అందిస్తుందీ ప్రింటర్. కార్డ్ సైజులో ఫొటోలను ప్రింట్ చేసే ఈ పోర్టబుల్ ప్రింటర్ ధర రూ.21,000. instax.comతోపాటు అన్ని ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ స్టోర్లలోనూ దొరుకుతుంది.

# సాహసికుల స్మార్ట్‌వాచీ!




స్మార్ట్‌వాచీల్లో రోజుకో మోడల్ వస్తున్నది. ఈ క్రమంలోనే భద్రతా ప్రమాణాలకు పెద్దపీట వేస్తూ.. 'స్విస్ మిలిటరీ ఆడియో' సంస్థ సరికొత్త రగ్గడ్ వాచీని తయారుచేసింది. 'వేగా' పేరుతో మార్కెట్లోకి విడుదల చేసింది. చెమటలు కక్కుతూ ట్రెక్కింగ్ చేసే సాహసికుల కోసం.. ఐపీ67 వాటర్‌ప్రూఫ్ టెక్నాలజీని ఇందులో వాడింది. 368*448 పిక్సెల్స్ 1.32 అంగుళాల ఎమోలెడ్ డిస్‌ప్లే.. పట్టపగలు కూడా ప్రకాశవంతంగా కనిపిస్తుంది. ఇందులోని ఫిట్ క్లౌడ్ ప్రొ యాప్.. వ్యాయామం, ఫిట్‌నెస్‌ను ఎప్పటికప్పుడు ట్రాక్ చేస్తుంది. 260 ఎంఏహెచ్ బ్యాటరీతో రోజంతా నడుస్తుంది. ఏడాది వారంటీతో వస్తున్న 'వేగా' ధర రూ.4,490. swissmilitaryaudio.comలో కొనుగోలు చేయవచ్చు.

# ఫిట్‌నెస్.. ఫిక్స్!







శరీరాన్ని ఆరోగ్యకరంగా ఉంచుకోవడానికి ఇప్పుడు చాలామంది బాడీ మసాజ్‌ను ఆశ్రయిస్తున్నారు. అయితే, ప్రతిసారీ మసాజ్ సెంటర్లకు వెళ్లడం సాధ్యంకాదు. దీనికి సమాధానమే.. 'కాంపెక్స్ ఫిక్స్ 2.0'. ఇంటి వద్దే ఉండి, ఎవరికివారే మసాజ్ చేసుకునేలా కాంపెక్స్ సంస్థ ఈ మసాజర్ గన్‌ను తీర్చిదిద్దింది. అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి తయారుచేసిన ఈ మసాజర్ గన్.. ఒక సెకన్‌కు 50 హిట్స్ ఇస్తుంది. మామూలు మసాజర్‌లతో పోలిస్తే.. 70శాతం అధికంగా శరీరంపై ఒత్తిడిని కలగజేస్తుంది. వివిధ శరీర భాగాలపై మసాజ్ చేసుకునేందుకు వీలుగా.. ఇందులో ఐదు ప్రత్యేకమైన రబ్బర్ టిప్స్ ఉంటాయి. ఇందులోని ఐదు 'బిల్ట్ ఇన్ స్పీడ్స్' ద్వారా మనకు నచ్చినట్టుగా మసాజ్ చేసుకొనే వీలు ఉంటుంది. ఇందులో 16 వోల్ట్స్ లిథియమ్ పాలిమర్ బ్యాటరీని ఏర్పాటుచేశారు. దీన్ని ఒక్కసారి చార్జ్ చేస్తే 90 నిమిషాల వరకూ పనిచేస్తుంది. ఈ మసాజర్ గన్ ధర రూ. 32,300. compex.comతోపాటు అన్ని ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ స్టోర్లలోనూ అందుబాటులో ఉన్నది.

# అతివల కోసం అస్రా!





**మహిళలు – హ్యాండ్‌బ్యాగు**లది విడదీయరాని బంధం! తెలిసిన ఇంటర్నేషనల్ ట్రావెల్ అండ్ లైఫ్‌స్టయిల్ బ్రాండ్ టూమీ.. 'అస్రా' పేరుతో సరికొత్త హ్యాండ్‌బ్యాగులకు రూపకల్పన చేసింది. నైలాన్‌తో తయారుచేయడం వల్ల ఈ బ్యాగులు ఎక్కువకాలం మన్నుతాయి. మెటాలిక్ లెదర్ ఫినిషింగ్‌తో అందంగానూ కనిపిస్తాయి. ఎలాంటి ఔట్‌ఫిట్‌కైనా నప్పుతాయి. ఇందులో రెండు ప్రధాన కంపార్ట్‌మెంట్లతోపాటు సెల్‌ఫోన్, సన్ గ్లాసెస్ పెట్టుకోవడానికి ప్రత్యేకంగా కంపార్ట్‌మెంట్‌ను ఏర్పాటుచేశారు. అంతేకాదు.. వీటి బరువు కేవలం 400 గ్రాములు మాత్రమే! మూడు సైజుల్లో, నాలుగు రంగుల్లో 'అస్రా' బ్యాగులను సంస్థ అందుబాటులో ఉంచింది. ఐదేండ్ల వారంటీతో వస్తున్న ఈ బ్యాగుల ధర రూ.45,000. tumi.in ద్వారా ఆర్డర్ ఇవ్వవచ్చు.